
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

**-మంత్రి సిబితారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ ఈనెల 25న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రారంభానికి రానుండటంతో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ పర్యటన ఏర్పాట్లపై ఎంపీ రంజిత్‌రెడ్డి, మూసి రివర్ బోర్డు చైర్మెన్ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాలె యాదయ్య, జైపాల్‌యాదవ్, ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, యెగ్గె మల్లేశం, దయనంద్, చైర్మెన్లు అమరవాది లక్ష్మీనారాయణ, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మెన్లు మనోహర్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులతో కలిసి ప్రత్యేక సమావేశమయ్యారు. అంతకుముందు కలెక్టర్ అమోయ్‌కుమార్, సీపీ మహేష్ భగవత్, అధనపు కలెక్టర్ ప్రతిక్‌జైన్, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. వివిధ విభాగాలకు సంబంధించి ఇంచార్జీలుగా ఉన్న అధికారులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. అనంతరం బహిరంగ సభ స్థలం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.

## అంకుశాపూర్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు



అంకుశాపూర్‌లో అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అంకుశాపూర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను మంగళవారం పంచాయతీ సిబ్బంది కూల్చివేశారు. పంచాయతీ పరిధిలోని వరంగల్ జాతీయ రహదారిపై హెచ్‌పీసీఎల్ వద్ద రోడుకు అనుకుని నిర్మిస్తున్న రేకుల షెడ్డు ఎలాంటి అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని గ్రామ ఎమ్మార్పీస్ అధ్యక్షుడు కప్పర గల్ల ఆంజనేయులు జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి తన సిబ్బందితో వెళ్లి అక్రమ నిర్మాణాన్ని తొలగించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన తొలగించివేస్తామని పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు.

## వివిధ వేషధారణలతో వీఆర్‌ఏల నిరసన

**కొత్తూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** కొత్తూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సమ్మె నిర్వహిస్తున్న వీఆర్‌ఏలు మంగళవారం బోనాలు, పోతురాజుల వేషధారణలతో, బతుకమ్మ అలంకరణతో, మహాత్మాగాంధీ వేషధారణలతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం తెలిపారు. కొత్తూర్ మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న వీఆర్‌ఏలు తహసీల్దార్ కార్యాలయం నుండి కొత్తూర్ వై జంక్షన్ వరకు వివిధ వేషధారణలతో భారీ ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.... ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మాపైన దయవుంచి పే స్కే ఇచ్చి మాకు న్యాయం చేయాలని కోరారు. లేనియెడల వీఆర్‌ఏలకు న్యాయం జరిగే వరకు పోరాటం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వీఆర్‌ఏలకు సొంత గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలన్నారు. వీఆర్‌ఏలకు పే స్కేల్, అర్హులైన వీఆర్‌ఏలను వీఆర్వోగా పదోన్నతి కల్పించాలన్నారు. 55ఏళ్లు నిండిన వీఆర్‌ఏల స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను సీఎం నేరవేర్చాలని డిమాండ్ చేశారు. సమ్మెలో కొత్తూర్ మండల వీఆర్‌ఏల అధ్యక్షులు హరినాథ్, భాస్కర్, భాను, శేఖర్, బాబయ్య, గోపాల్, సుజాత, అపర్ణ, స్వప్న, రాంచెంద్రయ్య, ముత్యాలు, యాదయ్య, నారాయణ ఉన్నారు.




నిరసన తెలుపుతున్న వీఆర్‌ఏలు

# ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్ కీలకం

**-మంత్రి సబితారెడ్డి వెల్లడి**

**మహేశ్వరం, ఆగస్టు 23, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరి జీవితంలో ఇంటర్ కీలకమని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. నూతనంగా మంజూరైన మీర్‌పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను విద్యాశాఖ మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... మీర్‌పేట్‌లో జూనియర్ కళాశాల, తుక్కుగూడలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఇంటర్ కీలకమని, ఇప్పుడే సరైన దిశలో వెళ్లి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు, భవనం పనులు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని ఆ తర్వాత అంతా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, ఆ దిశగా సహకరిస్తున్న వారికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రం ఏర్పాటు అయ్యాక 1000 గురుకులాలు ఏర్పాటు చేసినట్లు, 1150 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలుగా ఆప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. 75డిగ్రీ, 2పీజీ, లా కళాశాలలు ఏర్పాటు చేసినట్లు వీటిలో అడ్మిషన్ల కోసం డిమాండ్ పెరిగిందని, ప్రభుత్వం ఒక విద్యార్థిపై ఒక లక్ష25వేలు ఖర్చు చేస్తుందన్నారు. యూనివర్సిటీల్లో అమ్మాయిల శాతం పెరుగుతుందని, 60 నుండి 80శాతం వరకు ఉన్నత విద్యలో అమ్మాయిల శాతం పెరుగుతుండటంతో సీఎం కేసీఆర్ మహిళా యూనివర్సిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. జంట మున్సిపల్ కార్పోరేషన్లలో మరిన్ని ఉన్నత పాఠశాల కోసం కృషి చేస్తామన్నారు. ప్రతి కళాశాలలో ఒక కౌన్సిలర్ ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. మీర్‌పేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలలో 77మంది చేరగా అందులో 41మంది అమ్మాయిలు ఉండటం విశేషమన్నారు. ఈకార్యక్రమంలో మేయర్ దుర్గాదీప్‌లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ చైర్మెన్ ఒమర్ జలీల్, వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లు, కార్పోరేటర్లు, అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

## మూడుచింతలపల్లి మండల తహసీల్దార్‌గా వాణిరెడ్డి బాధ్యతలు

**-బదిలీపైవెళ్లిన తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి**

**శామీర్‌పేట, ఆగస్టు 23, ప్రభాతవార్త**
మూడుచింతలపల్లి మండల తహసీల్దార్‌గా వాణిరెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు. బదిలీ అయిన తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి ఆమెకు తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగించి రిలీవ్ అయ్యారు. ఆయన జిల్లా కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ వాణిరెడ్డిని, బదిలీ అయిన తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డిని రెవెన్యూ అధికారులు, సిబ్బంది వారిని సన్మానించారు. మండల పరిస్థితిని, వివరాలను ఆమెకు ఆయన వివరించారు. ఆ తరువాత సన్మాన కార్యక్రమం జరిగింది.

## అధిక సాంద్రతతో పత్తి సాగు చేయాలి



పత్తి పంటను పరిశీలిస్తున్న ఎఈవో రష్మిత

**దోమ.ఆగష్టు 23 ప్రబాతవార్త :**
అధిక సాందత్రతో పత్తి పంటను సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందని మోత్కూర్ వ్యవసాయ విస్తరణ అధికారి రష్మిత అన్నారు.మోత్కూర్ గ్రామములో అధిక సాంద్రతతో సాగు చేసిన రైతు మల్లేశం పత్తి పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను ప్రోత్సహించేందుకు అధిక సాంద్రత పత్తి సాగు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. గ్రోత్ రెగ్యూలెటర్ పిచికారి చేయడంవల్ల కణుపుల మద్యదూరం తగ్గించి,పంటకోత ఒకేసారి వస్తుందని,పంట ఖర్చు తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యూజివీడు కంపెనీ అదికారి శ్రీకాంత్,తదితరులు పాల్గోన్నారు.

## తాండూరులో ముస్లింల నిరసన



ఇందిరాచౌక్‌లో ధర్నా నిర్వహిస్తున్న ముస్లింలు.

**తాండూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త :**
హైదరాబాద్ గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వాఖ్యలకు నిరసనగా తాండూరులో ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. మహమ్మద్ ప్రవక్త, ఇస్లాంకు వ్యతిరేకంగా చేసిన వాఖ్యలపై మంగళవారం తాండూరులో ముస్లింలు నల్ల జెండాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఇందిరాచౌక్‌లో ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజాసింగ్‌పై కేసు నమోదు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా అడిషనల్ ఎస్పీ రషీద్ సంఘటన ఇందిరాచౌక్ వద్దకు చేరుకొని వారితో మాట్లాడారు. సమన్వయం పాటించాలని, శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. అనంతరం అడిషనల్ ఎస్పీ రషీద్‌తో పాటు పోలీస్టేషన్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్‌పై ఫిర్యాదు చేశారు. ముస్లిం మత పెద్దల పిర్యాదు మేరకు పోలీసులు రాజాసింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

**మేడ్చల్, ఆగస్టు 23. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలో పోచమ్మ, మైసమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన దేవాలయంలో అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలుఈ నెల 22 ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు నిర్వయించే ఈ వేడుకల్లో భాగంగామంగళవారం మంటప పూజ, దేవతా హవనము, యంత్రజపలు, దేవత పూజలు, హోమం తదితర కార్యక్రమాలకు ప్రత్యేక పూజలు చేపట్టారు. పలువురు భక్తులు విచ్చేసిపూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ శివకుమార్, టీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకుడు మల్లికార్జున్ స్వామి, రవి, శ్రీశైలం, వెంకటేష్, హన్మంత్‌రావు, శివకుమార్, లక్ష్మణ్, నగేష్, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న నిర్వహకులు, భక్తులు

# మేడ్చల్ జిల్లాలో మొదలైన రాజకీయ వేడి

**-మునుగోడు ప్రభావంతో కదులుతున్న పార్టీల నాయకులు**
**-టిఆర్‌ఎస్,బిజెపి,కాంగ్రెస్ పార్టీల్లో చలనం**
**-రానున్న ఎన్నికల కోసం సిద్ధం అవుతున్న వైనం**
**-బిజెపి,కాంగ్రెస్ పార్టీల నేతల దృష్టి అంతా మేడ్చల్ ఎమ్మెల్యే స్థానం పైనే..?**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లాలో రాజకీయ వేడి మొదలైంది. మునుగోడు ప్రభావంతో రాజకీయ పార్టీల కసరత్తులు ఆరంభమైనాయి. ఇక మునుగోడులో శనివారం జరిగిన సిఎం కెసిఆర్ టిఆర్‌ఎస్ బహిరంగసభకు టిఆర్‌ఎస్ శ్రేణులు మేడ్చల్ జిల్లా నుంచి తరలివెళ్లటం జరిగింది. అదే విధంగా మునుగోడులో ఆదివారం సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బిజెపి బహిరంగసభకు మేడ్చల్ జిల్లాకు చెందిన బిజెపి శ్రేణులు తరలివెళ్లటం జరిగింది. కొందరు కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే మునుగోడు నియోజకవర్గంకు గ్రామాల్లో పర్యటించటానికి కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లటం జరిగింది. మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌కు, ఎమ్మెల్యే పదవికి కూడ రాజీనామా చేయటం, ఆయన బిజెపిలో చేరటం టిఆర్‌ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలోనూ చర్చనీయాంశంగ మారింది. దీంతో మేడ్చల్ నియోజకవర్గ టిఆర్‌ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకుల్లో రాజకీయ చలనం మొదలైనాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ప్రధానంగ మేడ్చల్ నియోజకవర్గంపై అందరి దృష్టి పడింది. మేడ్చల్ స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి మల్లారెడ్డిని ఎదుర్కొనటానికి బిజెపి, కాంగ్రెస్ పార్టీలు గురిపెట్టి భవిషత్ కార్యచరణాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇటీవలనే ఘట్‌కేసర్ మండల ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి టిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ఆయనతో పాటు ఆ మండలానికి చెందిన కొందరు కూడ టిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి బిజెపిలో చేరటం జరిగింది. టిఆర్‌ఎస్ నాయకుల్లో కొంత వరకు షాక్ ఏర్పడగా బిజెపిలో మాత్రం ఆయన చేరికతో ఉత్సాహంతో ఉన్నారు. అదే దారిలో మరి కొందరు కూడ ఉన్నట్లు తెలుస్తుంది. ప్రధానంగ టిఆర్‌ఎస్‌లో అసంతృప్తిలో ఉన్న నాయకులకు బిజెపి నాయకులు గాలం వేస్తూ వస్తున్నారు. టిఆర్‌ఎస్ అధిష్టానం నాయకులు మాత్రం టిఆర్‌ఎస్‌కు ధోకా లేదని చెబుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడ మేడ్చల్ ఎమ్మెల్యే స్థానంపైనే గురి పెట్టి పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు క్రియాశీలకంగ పార్టీ కోసం పనిచేస్తూ ప్రజల ధరికి చేరుతూ రానున్న ఎన్నికల్లో అధికారమే, ఎమ్మెల్యే స్థానాన్ని దక్కించుకోవాలన్న లక్ష్యంగా ఆ పార్టీల నాయకులు కసరత్తులు చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అంటూ టిఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ధీమాలో ఉన్నారు. ప్రజలు మాత్రం రాజకీయ నాయకుల పనితీరును పార్టీల పరిస్థితిని గమనిస్తున్నారు. అందరి దృష్టి మునుగోడు నియోజకవర్గంలో రాజకీయంగా టిఆర్‌ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల స్థితిగతులను, ప్రజాభిప్రాయాలను తెలుసుకునే విధంగ కొందరు నాయకులు పనిచేస్తున్నట్లు సమాచారం. మేడ్చల్ నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే పదవి కోసం వచ్చే ఎన్నికలకు పలు పార్టీల నాయకులు సిద్ధం అవుతూ పలువురు సీనియర్ నాయకులు ఎదురుచూపుల్లో పడ్డారు. మేడ్చల్ జిల్లాలోనూ రాజకీయ వేడి ఆరంభమైందని పార్టీల నాయకుల తీరును బట్టి చెప్పవచ్చు.

# రైల్వే అండర్ బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలి

**-బీఎస్పీ వికారాబాద్ అంసెబ్లీ ఇంచార్జీ అంజన్న డిమాండ్**



మోమిన్‌పేట్,మొరంగపల్లి అండర్ రైల్వే బ్రిడ్జి పనులు నిర్లక్ష్యంతో పనులు పడుస్తున్నాయని ఈత కోడుతూ వినుత్న నిరసన వ్యక్తం చేస్తున్న వికారాబాద్ నియోజక వర్గ బీఎస్పీ పార్టీ ఇంచార్జీ పెద్ది అంజన్న డిమాండ్,

**కోట్‌పల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త;**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల వికారాబాద్ నియోజక వర్గంలోని మోమిన్‌పేట్, మొరంగపల్లి రైల్వే గేట్ వద్ద ఉన్న నిర్మాణం పనులు చేపట్టి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి అట్టర్ ప్లాప్ అయిందని దీంతో ప్రయాణీకులకు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు నిర్లక్ష్యంతో పనులు పూర్తి చేయడం లేదని వెంటనే పనులు పూర్తి చేయాలని మంగళవారం నాడు వికారాబాద్ నియోజక వర్గ బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జీ పెద్ది అంజన్న అందులో ఉన్న వాటర్‌లో వినుత్న రీతిలోనిరసన వ్యక్తం చేస్తు ఎమ్మెల్యే,డౌన్ డౌన్, ఎంపీ రంజిత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.గత రెండు సంవత్సరాలు అయిన పనులు వెగవంతం చేయకుండా నిర్లక్ష్యంతో పనులు చేస్తున్నారని అయన మండిపడ్డారు. వర్ష కాలంలో వచ్చే సరికే పనులు చేయకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంచేస్తుందన్నారు. కాంట్రాక్టు నిర్లక్ష్యంతో పనులు వేగవంతం చేయకపోవడంతో నీటితో నిండి స్విమింగ్‌పూల్ లా మారిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలని ఎలాంటి పక్కా ప్రణాళిక లేకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజాధనాన్ని వృధా చేస్తున్న ప్రభుత్వాలను ప్రజలు బుద్ది చెబుతారని అయన హెచ్చరించారు. హైదరాబాద్ టు ముంబై హైవే లింకు కలిగిన మోమిన్‌పేట్ తాండూర్ రోడ్డు అని అధికారుల పాలకుల నిర్లక్ష్యనికి ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు. వెంటనే అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలని అయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గఅధ్యక్షులు రాజు, యూత్ ఐకాన్, జి, క్రాంతికుమార్, అయా మండల అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్‌లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు,

## బిజెపి కార్యకర్తల అక్రమ అరెస్ట్‌పై ఆందోళన

**-సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**



ఘట్‌కేసర్‌లో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్దం చేస్తున్న బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
సిఎం కేసీఆర్ ప్రజాసంక్షేమాన్ని విస్మరించి ప్రజాధనాన్ని లూటీ చేస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని బిజెపి గిరిజనమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కునాథ్‌నాయక్ అన్నారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత ఇంటి ముట్టడికి యత్నించిన బిజెపి కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరశిస్తూ ఘట్‌కేసర్‌లో ఆందోళనకు దిగారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో బిజెపి నాయకులు రహదారిపై నిరసన ప్రదర్శన జరిపారు. అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. దిల్లీలో మద్యం మాఫియా కుంభకోణంలో ఎమ్మెల్సీ కవిత పాత్ర ఉందని, తన కూతురును కేసు నుంచి తప్పించేందుకు సిఎం కేసీఆర్ అనేకసార్లు దిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చారని బిక్కునాథ్‌నాయక్ ఆరోపించారు. అరెస్టులు, నిర్భంధాలతో రాష్ట్ర ప్రభుత్వం విపక్షాల గొంతునొక్కేందుకు ప్రయత్నిస్తుందని ప్రజలు టిఆర్‌ఎస్ సర్కారుకు తగిన రీతిలో గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు కాలేరు రామోజీ, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు మెట్టు నర్సింహ్మారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి కొటగిరి ప్రభంజన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, యువమోర్చ అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, నాయకులు వీరేశం, మల్లేశ , తావునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన వారికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**-జిల్లా సిపిఐ కార్యదర్శి**

**-మండల తహసీల్దార్‌కు వినతి**

**శామీర్‌పేట, ఆగస్టు 23, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ నిర్మాణం కోసం అంతాయిపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ,బిసిలకు చెందిన వారి భూములను ప్రభుత్వం తీసుకోవటం జరిగిందని, బాధితులకు వెంటనే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేందర్‌ను కలిసి బాధితులను ఆదుకోవాలని సిపిఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లిలోని సర్వేనెంబరు 87లో 52ఎకరాల 20గుంటల భూములను ప్రభుత్వం తీసుకుందని అన్నారు. పేదలను ఆదుకోవాలని పలుసార్లు అధికారులను, జిల్లా కలెక్టర్‌ను, మంత్రిని కూడ కలిసి కోరటం జరిగిందన్నారు. అంతాయిపల్లిలోని గ్యాప్ ఏరియాలో సర్వేనెంబరు 133లో ఇండ్ల స్థలాలకు ఆ భూమిని కేటాయించాలని కోరారు. దీనిలో జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్‌తో పాటు శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల సిపిఐ కార్యదర్శిలు టి.రాములుగౌడ్, వెంకటాచారిలు కలిసి తహసీల్దార్‌ను కోరారు.



శామీర్‌పేట మండల తహసీల్దార్ సురేందర్‌కు వినతిపత్రాన్ని అందజేసిన జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, మండలాల సిపిఐ కార్యదర్శిలు టి.రాములుగౌడ్, వెంకటాచారిలు

# అక్రమ భవన నిర్మాణ పనులు నిలిపివేత

**(వార్త కథనానికి స్పందన)**



భవన నిర్మాణానికి ఉపయోగించే ఇనుప కడ్డిలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

**ఇబ్రహీంపట్నం, అగస్టు 23, ప్రభాతవార్త:**
ఈ నెల 22న వార్త దినపత్రికలో రామస్వామి గండి కాలువాలో అక్రమంగా భవన నిర్మాణం చేస్తున్నారంటూ వార్త ప్రచూరితమైయింది.ఈ వార్తకు ఇబ్రహీంపట్నం కమీషనర్ యూసుఫ్ స్పందించి మంగళవారం తన సిబ్బందితో కలిసి అక్రమంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు నిలిపివేశారు.భవనాన్ని నిర్మించడానికి ఏర్పాటు చేసిన పనిముట్లను మున్సిపాలిటీకి తరలించారు. మళ్ళీ నిర్మాణపనులు చేపడితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా కమిషనర్ విలేకరులతో మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభానికి సిఎం కేసిఆర్ రానున్నారు.ఈ ఏర్పాట్లల్లో తీరిక లేకుండా ఉన్నాము.ఈ కార్యక్రమం పూర్తయిన మరుసటి రోజే అక్రమ కట్టడాలను నేలమట్టం చేస్తామని వివరించారు.



నీళ్ల లోపలికి రాకుండా కాంక్రిట్‌తో గోడ నిర్మించడినికి ఏర్పాటు చేసిన పనిముట్లను తోలగిస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది

## పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

### -నేడు మంత్రి మల్లారెడ్డి రాక



నాగిశెట్టిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తి కావటంతో ప్రారంభోత్స వానికి సిద్ధమవుతున్న దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 23, ప్రభాతవార్త**

నాగిశెట్టిపల్లి గ్రామం కొత్త గ్రామపంచాయతీగ ఏర్పడిన తరువాత తొలిసారి గ పలు అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించటం జరుగుతుంది. గతంలో కేశవరం గ్రామపంచాయతీకి అనుబంధంగ నాగిశెట్టిపల్లి గ్రామం ఉండేది. అయితే గత గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందు నాగిశెట్టిపల్లి గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీగ ప్రభుత్వం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గం కమిటీని ఎన్నుకోవటం జరిగింది. గ్రామ సర్పంచుగా కృపాకర్ రెడ్డిని ఏకగ్రీవంగ ఆ నాగిశెట్టిపల్లి గ్రామ ప్రజలు ఎన్నుకున్నారు. మూడు చింతలపల్లి మండలంలోని నాగిశెట్టిపల్లి గ్రామంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలు ముఖ్య అతిథిలుగా విచ్చేసి ప్రారంభించ నున్నారు. అదే విధంగ సిసి, బిటి రోడ్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను మంత్రి మల్లారెడ్డి వాటిని ప్రారంభించనున్నారు. మరి కొన్ని అభివృద్ధి పనులను కూడ ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి నాగిశెట్టిపల్లి గ్రామంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, నాగిశెట్టిపల్లి గ్రామ సర్పంచు కృపాకర్‌రెడ్డిలు గ్రామపంచాయతీ భవనంను ప్రారంభిస్తున్నందున ఏర్పాట్లను వారు సందర్శించి పరిశీలించారు. అయితే బుధవారం మధ్యాహ్నం 12గంటలకు నాగిశెట్టిపల్లి గ్రామాన్ని మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి,జడ్పీటిసి,సర్పంచులు,ఎంపిటిసిలు, గ్రామపంచాయతీ పాలకవర్గం వారు, పలువురు అధికారులు, నాయకులు పాల్గొననున్నారు.

## బిజెపిని విమర్శించే అర్హత మీకు లేదు

### -బురుకుంట సంజీవ

**శంషాబాద్ ఆగస్టు23,ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ను విమర్శించే అర్హత శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్‌కు లేదని శంషాబాద్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు బూరుకుంట సంజీవ పేర్కొన్నారు.హిందూ ధర్మం కోసం తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా వారి అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న బిజెపి చీఫ్ బండి సంజయ్‌పై ఆరోపణలు చేసే ముందు తమ స్థాయి ఏంటో గుర్తు పెట్టుకోవాలని సూచించారు.ఫామ్ హౌస్‌కు పరిమితమైన ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రజల్లో తిరిగే విధంగా ప్రజా సమస్యలను గుర్తించే విధంగా మేలుకొల్పిన ఘనత సంజయ్ కుమార్‌కే దక్కుతుందని అన్నారు.రాష్ట్ర పరిపాలనను గాలికి వదిలి ఫామ్ హౌస్‌కు ప్రగతి భవన్‌కు పరిమితమైన కెసిఆర్‌ను ప్రజల్లోకి రప్పించిన ఘనత సంజయ్ కుమార్ సొంతమని సంజీవ పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేసి సత్తా చాటబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగిందని ఇక టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అడ్రస్ గల్లంత కావడం ఖాయమని సంజీవ స్పష్టం చేశారు.


## ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలని రియల్టర్ల వినతి



ఘట్‌కేసర్ సబ్‌రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రియల్‌ఎస్టేట్ వ్యాపారులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 23, ప్రభాతవార్త:** నిషేధిత సర్వేనంబర్ల పరిధిలోని వెంచర్లలో నిలిపివేసిన స్థలాల రిజిస్ట్రేషన్లను తిరిగి పురుద్ధరించాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ మంగళవారం ఘట్‌కేసర్ సబ్‌రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేసింది. ఘట్‌కేసర్ మండలంలో పలు సర్వేనంబర్లను అధికారులు నిషేధిత జాబితాలో పెట్టి రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో ప్లాట్ల క్రయవిక్రయదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దాదాపు 50 ఎకరాల లేఔట్‌లో ఒక ఎకరం భూమిపై ప్రొహిబిషన్ ఉండగా మొత్తం వెంచర్‌లోని స్థలాలు రిజిస్ట్రేషన్లు చేయకుండా నిలిపి వేయడం సమంజసంగా లేదన్నారు. హెచ్ఎండిఏ వెంచర్‌లోని స్థలాలను సైతం రిజిస్ట్రేషన్ కాకుండా చేశారని, కొండాపూర్‌లో ఒక సర్వేనంబర్‌పై మూడు లేఔట్లు ఉండగా ఒక సర్వేనంబర్‌లో కేసు ఉందని మూడు లేఔట్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో ఇబ్బందులు వస్తున్నాయని పేర్కొన్నారు. నిషేధిత సర్వేనంబర్ల పరిధిని గుర్తించి వాటి వరకే మార్క్ చేసి మిగతా ప్లాట్లకు ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లు చేసేలా చర్యలు తీసుకోవాలని రియల్టర్లు ఎస్ఆర్ఓకు విజ్ఞప్తి చేశారు.

## యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



మేడ్చల్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీజేవైఎం నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 23. ప్రభాతవార్త ః**

ఎమ్మెల్సీ కవిత ఇంటి ముందు ధర్నా చేసిన యువమోర్చా కార్యకర్తల అరెస్టుకు నిరసనగామంగళవారం మేడ్చల్‌లో బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షుడు వంశీవిజయ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మేడ్చల్ సరూరల్ జిల్లా కార్యదర్శి రాఘవరెడ్డి, నాయకులు చేతన్ గుప్త, ప్రవీణ్ గౌడ్, విశ్వజిత్, వంశీరెడ్డి, రాజానంద్, అంజనేయులు ముదిరాజ్, అర్జున్, రాజుగౌడ్, వినోద్, సర్వేశ్వర్‌రెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం స్మశానవాటిక స్థల మార్పిడి చేయాలని వినతి

**ఘట్‌కేసర్, ఆగష్టు 23, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సర్వేనంబర్ 166 ప్రభుత్వ భూమిలో ముస్లీంలకు స్మశానవాటికను ఏర్పాటు చేయకూడదని స్థానిక నాయకులు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్ర o అందజేశారు. కొండాపూర్ సర్వేనంబరు 166లోని 2 ఎకరాల స్థలాన్ని ముస్లీంల స్మశానవాటికకు కేటాయించాలని ప్రతిపాదించారని తెలిపారు. ఇక్కడ పేదలు ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని పక్కనే హెచ్ఎండిఏ వెంచర్లలో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. సర్వేనంబర్ 166లో ప్రభుత్వ బాలికల ఐటిఐ కళాశాల నిర్మాణం జరుగుతుందని, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, మార్కెట్ యార్డు, చేయాలని, కమ్యూనిటీహాలు నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భవనాలు, జనావాసాల మధ్య ముస్లీంలకు స్మశానవాటికను ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని స్థానికుల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో కొండాపూర్ సమీపంలోని సర్వేనంబర్ 152లోని ప్రభుత భూమిలో ముస్లీంలకు స్మశానవాటిక కోసం స్థలం కేటాయించారని అక్కడే వారికి స్మశానం ఏర్పాటు చేయాలని కోరారు

# ఎమ్మెల్సీ కవితి ఇంటిపై దాడి సరికాదు : ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

ఎమ్మెల్సీ కవితి ఇంటిపై భారతీయ జనతా పార్టీ నాయకులు దాడి చేయడం సరికాదని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 22న కవితపై ఎటువంటి ఆధారాలు లేకపోయినా నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఆమె ఇంటిపై దాడికి దిగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిజెపి నాయకులు తీవ్రవాదుల్లా, దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కవితి ఇంటిపై దాడి చేసిన బిజెపి నాయకులు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి బ్లాక్ మేయిల్ రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు యంజి రాములు, నాయకులు నర్సింలుయాదవ్, విజయ్‌కుమార్, నారాయణ, చందర్ నాయక్, కలీం, రాజు స్వామి, మచ్చేందర్, బండిమోహన్, శివప్ప, చిన్న, రయీస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

### మాడ్గిలో సిసి రోడ్డుకు శ్రీకారం

**జహీరాబాద్ (మొగుడంపల్లి), ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాడ్గి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే మాణిక్‌రావు సిసిరోడ్డు నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో రూ. 5 లక్షల సిడిపి నిధులతో, ఖంజమీాల్‌పూర్‌లో రూ. 5లక్షలతో సిసి రోడ్డు పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమాల్లో జడ్పీటిసి సభ్యులు మోహన్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ ఆత్మకమిటి చైర్మన్ విజయ్ కుమార్, మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండల నారాయణయాదవ్, నాయకులు సంజీవ ొడ్డి, యండి తన్వీర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సురేశ్, రఘు, షకీల్, తుకారం పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ని బేషరతుగా విడుదల చేయాలి

**సదాశివపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా మంగళవారం పట్టణంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి రోడ్డుపై ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య యుతంగా నిర్వహిస్తున్న సంగ్రామ యాత్రను అడ్డుకోవడానికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పోలీసులను వాడుకుంటుందని ప్రజా సంగ్రామ యాత్రను రాష్ట్ర ప్రజలు ఆదరించడంతో కేసిఆర్ ప్రభుత్వం ఈర్ష భావంతో అడ్డుకోవాలని హనుమకొండ ఏసిపి ద్వారా పన్నాగాలు పన్నుతోందని రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంగా ముగుస్తుందని ముగింపు సభ భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేస్తారని కేసిఆర్ పతనం ప్రారంభమైందని అందుకే రాష్ట్ర బిజెపి నాయకులపై లేనిపోని కేసులు పెడుతూ కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారన్నారు. ప్రజల మనస్సులోంచి బిజెపిని తొలగించలేరని రాష్ట్ర ప్రజలు బిజెపిని ఆదరించడం తట్టుకోలేక ఈ అక్రమ అరెస్టులు చేస్తున్నారని వెంటనే రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్‌రావు, బిజెపి రాష్ట్ర మాజీ కిసాన్ మోర్చ కార్యదర్శి తోట చంద్రశేఖర్, పట్టణ, మండల అధ్యక్షులు శ్రీనివాస్, అంబదాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశం, సిహెచ్. సత్యనారాయణ, పట్నంల సంగమేష్, సుధాకర్, వీర కృష్ణారెడ్డి, సంగమేశ్వర్, ఏసన్న, శ్రీశైలం, భవానీప్రసాద్‌యాదవ్, అశోక్‌స్వామి, మహేష్, హరీష్, మోర్చాల అధ్యక్షులు రవి, శ్రీనివాస్, హరీష్, రమేష్, అంజి, శ్రీకాంత్, నితీష్ పాల్గొన్నారు.



బిజెపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

## 25న ఎస్టీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**కంగ్టి, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎస్టీ (గిరిజనుల)కు కార్పొరేషన్ స్వయంఉపాధి 2021-22 ఆర్థిక సంవత్సరానికి దరఖాస్తుచేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేయుటకు ఇంటర్వ్యూలు ఈ నెల 25వ తేదీన తడ్కల్ ఏపీజీవీబీ బ్యాంక్‌లో, ఎపీజీవీబీ కంగ్టి బ్యాంకు వారి సహకారంతో కంగ్టి మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఎస్టీ కార్పొరేషన్ కింద దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు పైన తెలిపిన ప్రకారం విధిగా హాజరు కావాలని వారు తెలిపారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**మర్కుక్, ఆగస్టు 23 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందని దుబాషి అర్చన అనారోగ్యం కారణంగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంత్రి హరీశ్‌రావు, ఎంపిపి పాండుగౌడ్ సహకారంతో లబ్ధిదారురాలికి రూ.26వేల సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా మంగళవారం ఆమెకు చెక్కును ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రభాకర్, నర్సింలు, బాలయ్య, కిష్టయ్య, దేవయ్య, నర్సయ్య, చంద్రం, మల్లయ్య, చంద్రయ్య, బాబు, ఎర్రోళ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**మర్కుక్, ఆగస్టు 23 (ప్రభాతవార్త):** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు సంపూర్ణంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ చేబర్తి మహేష్ ఆధ్వర్యంలో ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళి విద్యార్థులకు విద్య వ్యవస్థపై అవగాహన కల్పించి బంద్ పాటించాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలో బంద్ విజయవంతంగా సాగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొమ్మని దయాకర్, జాలని స్వామి, బొమ్మని ప్రభాకర్, ఎల్కంటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నివారణకు చర్యలు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 23 (ప్రభాతవార్త):** కుష్టువ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి అరికట్టేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర జెడి జాన్‌బాబు అన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో కుష్టువ్యాధి నివారణకై ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించి చర్యలు చేపడుతున్నట్లు జగదేవ్‌పూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి మహేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాధి ప్రాథమిక దశలో ఉన్నప్పుడు గుర్తిస్తే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని, అందులో భాగంగానే రాష్ట్ర శాంపిల్స్ సేకరణ బృందం ఆధ్వర్యంలో దౌలాపూర్ గ్రామంలో శాంపిల్స్ సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాంపిల్స్ సేకరణ బృందం సభ్యులు లోకేందర్, నర్సింహ్మారెడ్డి, లూర్థు, జిల్లా డిఎంఓఎస్ అధికారి అయిలయ్య, జగదేవ్‌పూర్ పిహెచ్‌సి సిబ్బంది జితేందర్‌రెడ్డి, శ్రీనాథ్, సురేష్ పాల్గొన్నారు.

## చాకలి ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

గజ్వేల్, ఆగస్టు 23 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామానికి చెందిన చాకలి ప్రశాంత్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మంగళవారం జగదేవ్‌పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్‌తో పాటు ఉపాధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.14వేల ఆర్థిక సహాయం అందించారు. వారితో పాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రజక సంఘం నాయకులు నర్సింలు, శ్రీధర్‌లు తమవంతు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చాకలి ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రశాంత్‌కు భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారని, వారికి ఎలాంటి ఆస్థి లేకపోవడంతో దీన స్థితిలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ రజక సంఘం అధ్యక్షుడు టెంట్‌హౌజ్ నర్సింలు, జగదేవ్‌పూర్ మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షుడు రాచకొండ యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, రాచకొండ బాల్‌నర్సయ్య, కంచర్ల స్వామి, కర్ణాకర్, హనుమాండ్ల మనోహర్, చంద్రం, పోలీస్ కానిస్టేబుల్స్ సోమయ్య, రవి ఉన్నారు.

## బండి సంజయ్ అరెస్ట నిరసిస్తూ బిజెపి నాయకులు దీక్ష

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎంపి బండి సంజయ్‌కుమార్‌ని అరెస్ట్ చేశారు. ఈ అక్రమ అరెస్ట్ నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో సాయంత్రం 5 నుండి 6 గంటలవరకు నిరసనదీక్ష చేయటం జరిగింది. దీక్షలో చంద్రశేఖర్, కొండాపురం జగన్, విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు హన్మంత్‌రెడ్డి, మహీందర్, నాయకులు నర్సారెడ్డి, రాములు, నాయికోటీ రమేష్, మందుల నాగరాజు, కాసిని వాసు,అశ్వంత్, పవన్‌ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు పాపయ్య, బండి శ్రీకాంత్, మహిళా నాయకులు ఈశ్వరిరెడ్డి, స్వర్ణలత, శ్రీనివాస్‌గుప్తా, గురునాథ్, ఆంజనేలు, పీడీ సందీప్ పాల్గొన్నారు.

## మునిగడపలో ఉచిత వైద్య శిబిరం

**జగదేవ్‌పూర్, ఆగస్టు 23 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని మునిగడప గ్రామంలో మంగళవారం శైలగిరి క్లీనిక్ ఆధ్వర్యంలో ఎస్ఎన్ఆర్ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో వృద్ధులకు, చిన్నపిల్లలకు జలుబు, జ్వరం, వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శైలగిరి క్లీనిక్ డాక్టర్ యాదగిరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని తమ క్లీనిక్ ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాల్‌లక్ష్మిఅయిలయ్య, శైలగిరి మెడికల్ డైరెక్టర్ విజయ్‌కుమార్, ఎస్ఎన్ఆర్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ రాజు, వైద్య సిబ్బంది శిరీష, కావ్య, ఈశ్వరి పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో ఘనంగా వరలక్ష్మీ పూజలు

**కొమురవెల్లి అగస్టు 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆర్యవైశ్య మహిళలు మంగళవారం మండల కేంద్రంలోని అర్యవైశ్య సత్రంలో శ్రావణ మాసం చివరి రోజు కావడంతో వరలక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని అంగరంగవైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్యవైశ్య మహిళ సంఘం నాయకులు ఉప్పల రాణి, మాంకాల అరుణ, అంబటిపల్లి అర్చన, కళ్యాణి, మాంకాల సబిత, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

**హుస్నాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాలల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఎబివిపి హుస్నాబాద్ నగర కార్యదర్శి ఆదిత్య అన్నారు.మంగళవారం ఎబివిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని జూనియర్ కళాశాల బంద్‌ను హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల సమస్యలను గాలికి వొదిలి కార్పొరేట్ కళాశాలలకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అడ్మిషన్లు ఆన్‌లైన్ చేయడంతోపాటు ప్రభుత్వ కళాశాలలు విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎబివిపి నాయకులు శివకుమార్, రాకేష్, వేణు, అరుణ్‌కుమార్, రాజేష్, సందీప్, అన్వేష్, రమేష్, అఖిల్, రాజు పాల్గొన్నారు.

**ఎమ్ఎస్‌పి ఆధ్వర్యంలో...**

ఎమ్ఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మంగళవారం మహాజన సోషలిస్టు పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ఎనగందుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌కు నిర్వహించారు. ఈ సందర్భంగా బంద్‌కు సహకరించిన హుస్నాబాద్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్‌పిఎస్ నాయకులు కొమురయ్య, సంపత్, రాజయ్య, కనుకవ్వ, హనుమవ్వ, లక్ష్మి, సుజిత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏబివిపి నాయకులు

# మహనీయుల త్యాగాలను నేటి తరాలకు తెలపాలి : ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

స్వతంత్ర భారత 75వ వజ్రోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం బీహెచ్ఈఎల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశం కోసం మహనీయులు చేసిన త్యాగాలను నేటి తరాలను తెలియచెప్పాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలను అనుగుణంగా ద్విసప్తహా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వజ్రోత్సవాల సందర్భంగా పటాన్‌చెరులో 150 అడుగుల ఎత్తులో జాతీయ జెండా, పైలాన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించారు. యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలకు అందించిన కంప్యూటర్లను, షేడ్‌ను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల భాగస్వాములు కావడంపట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీనగర్ కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాములు, టీఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్, పృథ్వీరాజ్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## రేపు మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి వర్ధంతి

**నారాయణఖేడ్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే పి.కిష్టారెడ్డి వర్ధంతి సభను ఈనెల 25వ తేదిన గురువారం ఉదయం పది గంటలకు పంచగామలోని ఆయన సమాధి వద్ద నిర్వహించనున్నట్లు ఆయన కుమారులు టీపీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, పి.సుధాకర్‌రెడ్డిలు తెలిపారు.కార్యక్రమానికి అభిమానులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధికసంఖ్యలో రావాలని వారు కోరారు.

## కందిలో అసరా పింఛన్ పత్రాల పంపిణీ

**కంది, ఆగస్టు 23, ప్రభాతవార్త:** కంది పంచాయతీలోని 8వ వార్డులో ఆసరా పింఛన్ పత్రాలను సర్పంచ్ విమలవీరేశం పంపిణీ చేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు దృవపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, నాయకులు కుమ్మరి జంగయ్య, వడ్ల రవి, రాధికా పోచినాథ్, జల్లా సురేష్, రియాజ్, ఎర్కల బాలయ్య, దుర్గయ్య, కే సత్యనారాయణ, లక్ష్మమ్మ, అరుణాబాయి, బాలమణి, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు న్యాల్‌కల్‌లో వైద్య శిబిరం : ఎస్ఐ

**న్యాల్‌కల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఈ నెల 24వ తేదీన మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వినయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యాల్‌కల్‌లోని బస్టాండు ఆవరణలో ఉదయం10 గంటలకు శ్రీబాలాజి మెడికవర్ ఆస్పత్రి వారు నిర్వహించే శిబిరం సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుందన్నారు. శిబిరానికి ప్రజలు చేరుకుని వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎస్సై సూచించారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్‌బుక్స్‌ల పంపిణీ

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మంగళవారం పటాన్‌చెరు మండలంలోని రామేశ్వర, బండ వీకర్ సెక్షన్ కాలనీలో హనీఫిన్ వారి సహకారంతో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ వారు ఎడ్యుకేషన్ కిడ్స్ స్కూల్ బ్యాగ్ నోట్‌బుక్స్, కంపాస్, షూ టై బెల్ట్ తదితర వస్తువులు సరఫరాచేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి, విద్యార్థుల సంఖ్య పెంచాలనే ఉద్దేశంతో ఆ సంస్థ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని మధుసూదన్‌రెడ్డి చెప్పడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు శౌరాలు, పాఠశాల యాజమాన్యం విద్యార్థినీ, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అంగన్వాడి పిల్లలకు పలకలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామేశ్వరం బండ గ్రామ సర్పంచ్ శ్రీధర్‌ని అంకిరెడ్డి, సిడబ్ల్యూసి మెంబర్ జి వెంకటేశం, అడ్వాన్స్ సెక్రెటరీ హెచ్ మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్, చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్స్ ముహజీబ్ (సమీర్) తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**గుమ్మడిదల, ఆగష్టు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో జంగిటి పోచమ్మ అనారోగ్యంతో మరణించినందుకు అంత్యక్రియలకు మృతురాలి కుటుంబ సభ్యులకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి తుడుం కాంతారావు, గుమ్మడిదల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండగల వెంకటేష్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పుట్ట నాగులు, గ్రామ టీఆర్ఎస్కె అధ్యక్షులు గుండాగళ్ల రాజు, విద్య కమిటీ చైర్మన్ ఎర్రోళ్ల శంకర్, వార్డు సభ్యులు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, జంగిటి మల్లేష్, రావుల మహేష్, ఇప్ప రామకృష్ణారెడ్డి, ఎల్ల బోయిన యాదగిరి, లసంగల యాదగిరి, పాష, పూడూరు యాదగిరి, పుర యాదగిరి, ఎల్లబోయిన భిక్షపతి, ధనల్ల రవి, పోతరాజు నర్సింగరావు, గ్రామ తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఏల డిమాండ్లను నెరవేర్చాలి

**కంది, ఆగస్టు 23, ప్రభాతవార్త:** విఆర్‌ఏలు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి పట్టకపోవడం విడ్డూరంగా ఉందని ఏఐటియుసి నాయకులు ఎంఏ ఖాజా విచారం వ్యక్తం చేశారు. కందిలోని తహసీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఏలు చేపడుతున్న నిరవధిక సమ్మె మంగళవారంతో 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంఏ ఖాజా దీక్షా శిబిరానికి చేరుకుని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ సాక్షిగా సిఎం కెసిఆర్ విఆర్‌ఏలకు చేసిన హామీలు అమలు చేయకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే జెఏసి నాయకులతో చర్చించి ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## విఆర్‌ఏలకు రెవెన్యూ అధికారుల మద్దతు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నెలరోజులుగా విఆర్‌ఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు రెవిన్యూ అధికారులు మంగళవారం సంఘీభావం ప్రకటించారు. దీక్షా శిబిరానికి మండల గిర్థవార్, సీనియర్ సహాయకులు చేరుకుని విఆర్‌ఏలకు మద్దతు ప్రకటించారు. దీక్షలు పాల్గొన్న విఆర్‌ఏలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా జేఏసి చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు వై మురళి,నాయకులు నవీన్, ఈశ్వర్, సంధారాణి, రేణుక, మనీషా, యాదగిరి, నగేష్, రమేష్‌లతో పాటు మండలంలోని ఆయా గ్రామాల 60 మంది విఆర్‌ఏలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**కొండాపూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగారెడ్డి ఆసుపత్రికి వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో ఇద్దరు చనిపోయారు. మృతులు దొబ్బకుంట తండాకు చెందిన తోప్య, సునీత గా గుర్తించారు. వీరి వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాలను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**జోగిపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**విద్యుత్ షాక్‌తో ఓ రైతు మృతిచెందిన సంఘటన అందోల్ మండల పరిధిలోని ఆక్సన్‌పల్లి గ్రామంలో మంగళవారం ఉదయం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం...ఆక్సన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు బాబుమియా (55) మూడు ఎకరాల పొలం ఉంది. వరి పంటను సాగు చేస్తున్నాడు. మంగళవారం ఉదయం ఇంటి నుంచి వరి పంటకు రసాయన పిచికారి చేసేందుకు వెళ్లాడు. పొలంలో బోరు మోటర్ వైరు వేలాడతూ ఉండడంతో కటింగ్ ప్లేయిర్‌తో కట్ చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ సరఫరా ఉండడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహన్ని తరలించారు. మృతుడు భార్య షరీఫ్ ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## దొరికిన బంగారం-ఆనందంలో కుటుంబం

**కంది, ఆగస్టు 23, ప్రభాతవార్త:** బంధువుల వద్దకు వెళ్లే హడావిడిలో చేతికి ఉన్న రెండు తులాల బ్రాస్లేట్‌ను పోగొట్టుకున్న వ్యక్తికి పోలీసులు చాకచక్యంగా వ్యవహించి పోయిన బంగారాన్ని తిరిగి అప్పగించిన సంఘటన మంగళవారం జరిగింది. సంగారెడ్డి రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం...సంగారెడ్డి పట్టణంలోని అస్తబుల్ కాలనీలో నివాసం ఉండే కొమ్ముల శ్రీనివాస్ ఈ నెల 21వ తేదీన హైదరాబాద్‌లోని బావమరిది వివాహానికి కుటుంబసభ్యులతో బయలుదేరాడు. కాగా వాహనంలో పెట్రోల్ పోసుకునేందుకు కంది శివారులోని జాతీయ రహదారి పక్కన జంజం దాబా పక్కనగల పెట్రోల్ బంక్‌లో ఆగాడు. అక్కడ పెట్రోలు పోయించుకుంటుండగా చేతికి ఉన్న రెండు తులాల బ్రాస్లెట్ కింద పడిపోయింది. ఇది చూసుకోకుండా అతడు పెళ్లికి వెళ్లిపోయాడు. అక్కడ చేతికి బ్రాస్లెట్ లేని విషయాన్ని గమనించి పెట్రోల్‌బంక్ వద్దే బ్రాస్లెట్ పడిపోయి ఉంటుందని అనుమానించి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును అందుకున్న ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి సిబ్బంది మహేష్‌తో కలిసి సిసి పుటేజ్ ఆధారంగా దర్యాప్తు నిర్వహించి బ్రాస్లెట్‌ను అందుకున్న వ్యక్తుల నుంచి బంక్ మేనేజర్ దామోదర్‌రెడ్డి, సిబ్బంది సహకారంతో బ్రాస్లెట్‌ను స్వాధీనం చేసుకుని శ్రీనివాస్‌కు మంగళవారం అందచేసినట్లు ఎస్ఐ వివరించారు.



పోగొట్టుకున్న బంగారిన్ని అప్పగిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి దృశ్యం

# పార్కు స్థలాల రక్షణకు చర్యలు చేపట్టాలి

## - కొర్రెముల గ్రామ సభలో గ్రామస్తుల వినతి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
పంచాయతీ పరిధిలోని పంచాయతీ ఆస్తులైనా పార్కు స్థలాల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ సభలో గ్రామస్తులు కోరారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళ వారం సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభకు హాజరైన గ్రామస్తులు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సభ దృష్టికి తెచ్చారు. ప్రధానంగా పంచాయతీ పరిధిలోని పార్కు స్థలాల రక్షణకు ఫెన్సింగ్ ఏర్పాటుతో పాటు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని 15 పార్కులకు ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. మిగతా వాటికి తగిన రక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీ పరిధిలోని ప్రత్యూష నగర్ కాలనీ, బాలాజీ నగర్‌కాలనీకి తాగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. కృష్ణా తాగునీటిపైపులైన్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయని అతి తొందరలోనే తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఇదే కాలనీలో నెలకొన్న డ్రైనేజి సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ కాలనీవాసులకు తెలిపారు. కొర్రెముల గ్రామంలోని గ్రంథాలయ భవనాన్ని త్వరలో ప్రారంభించి నిరుద్యోగ యువత చదువుకోవడానికి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గ్రామంలో దోమల బెడద ఎక్కువగా ఉందని గ్రామస్తులు తెలుపగా వారంలో రెండు రోజుల పాటు దోమల నివారణకు ఫాంకింగ్ చేస్తామని తెలిపారు. గ్రామంలో ఇంటింటీకి తిరిగి కరెంటు బిల్లు పంపిణీ చేసే విధంగా విద్యుత్ అధికారులతో మాట్లాడి చర్యలు చేపడుతామని తెలిపారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు అడ్డంగా నాటిన హరితహారం మొక్కలను అవసరమైన చోట తొలగిస్తామని సభ్యులు అడిగిన ప్రశ్నలకు కార్యదర్శి కవిత సమాధానమిచ్చారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఎంపీటీసీ బోడ్డు వినోద, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, కార్యదర్శి కవిత, మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ బోడ్డు నాగార్జున, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, జి. లక్ష్మి, బాస్కర్, డి. ఆంజనేయులు, కోళ్ల ఈశ్వరి, నాయకులు కె. యాదగిరి, బాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


కొర్రెములలో జరిగిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత


చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**బొంరాస్‌పేట్, ఆగస్టు23ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హైదరాబాద్‌లోని అయన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో ప్రవేట్ ఆసుపత్రులలో వైద్యం చేసుకుంటున్న పేదవారికి వైద్యఖర్చులకోసం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార ఆర్థికసహాయం అందించి పేదలకు కొండంత అండగా ఉందని అన్నారు. బొంరాస్‌పేట్ మండలం ఎన్కేపల్లి గ్రామానికి చెంఇన మల్లేషంకు కుటుంబానికి 2లక్షల 50 వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ జడ్‌పిటీసి కోట్ల మహిపాల్, తాలుక యూత్ నాయకులు నరేష్‌గౌడ్, మండల బిసిసెల్ అధ్యక్షులు రవి గౌడ్, సోమ్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగియుండాలి

- టీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నారాయణ్‌రెడ్డి


మంబాపూర్‌లో గోపాలక్రిష్ణ విగ్రహన్ని ఊరెగిస్తున్న దృశ్యం

**పెద్దేముల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు దైవచింతన కలిగియుండాలని మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్. నారాయన్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో గోపాల క్రిష్ణ దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా మంగళవారం గోపాల క్రిష్ణ విగ్రహన్ని హనుమాన్ దేవాలయం నుంచి వీధుల గుండా ఊరెగింపుగా తీసుకెళ్ళారు. డప్పు, డోలు వాయిద్యాల, భజన ఆటల పాటలతో గోపాలక్రిష్ణ విగ్రహన్ని కన్నుల పండువగా ఊరెగింపుగా నూతన దేవాలయం వరకు తీసుకెళ్ళారు. ఈ సందర్బంగా ఎస్. నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు భగవన్నామ స్మరణ చేస్తే కష్టాలు తొలగి సుఖాలు ప్రాప్తిస్తాయని అన్నారు. ఆద్యాత్మికం పట్ల ప్రతిఒక్కరు అవగాహన కలిగియుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్, శ్రావన్, యంపిటిసి వై. శ్రీనివాస్, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు సందీప్‌కుమార్, గ్రామస్థులు బల్లమల్లయ్య, జుంటుపల్లి నర్సిములు, ముదిని రాములు, మారుతి, సంగెం హన్మయ్య, తలారి రాములు, డి. శివారెడ్డి, కె. శ్రీనివాస్, సిహెచ్ నర్సిములు, హెచ్ దస్థప్ప, మంతటి లాలప్ప, మహేష్, రాజవర్ధన్‌రెడ్డి, టి. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత వెంటనే రాజీనామా చేయాలి


ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బీజేపీ నాయకులు

**షాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :**
లిక్కర్ కుంబకోణంలో సీఎం కేసీఆర్ కూతురు ఎమెల్సీ కల్వకుంట్ల కవిత వెంటనే రాజీనామా చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం బీజేపీ నాయకులను అరెస్టులకు నిరసనగా షాబాద్ చౌరస్తాలో ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీజేపీ నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వం కక్షపూర్వకంగా బీజేపీ కార్యకర్తల మీద దాడి చేసి వారిని అక్రమంగా అరెస్టు చేసి, కేసులు పెట్టడం దారుణమన్నారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, ఓబీసీ జిల్లా కార్యదర్శి మాణెయ్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మహేందర్, నాయకులు నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, మహేష్, సత్యనారాయణ, సంజీవ, రాఘవేందర్, గోవర్ధన్, భూషన్, సురేష్, శ్రీనివాస్, రాకేష్ తదితరులు ఉన్నారు.


## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్


అంబెద్కర్ విగ్రహం వద్ద మౌనం పాటిస్తున్న విద్యార్థులు

**పెద్దేముల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
కులతత్వంత హత్యకు నిరసిస్తు మంగళవారం యంఆర్‌పిఎస్ అధ్వర్యంలో మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్బంగా యంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ స్వామిదాసు మాట్లాడుతూ రాజస్థాన్‌లోని శిశుమందిర్ పాఠశాలలో దళిత విద్యార్థి ఇంద్రకుమార్‌ను కులతత్వంత హత్య చేయడాన్ని నిరసిస్తు పాఠశాలల బంద్‌కు పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా పెద్దేముల్ అంబెద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులతో మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ యంఆర్‌పిఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు క్రిష్ణ మాదిగ, మారెపల్లి గ్రామ కమిటి అధ్యక్షుడు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బ్యానర్ పై బురద జల్లిన గుర్తు తెలియాని వ్యక్తులు

**బషీరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
నావంద్గి(బషీరాబాద్) రైల్వే స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రంపై చిత్రించిన తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బ్యానర్ పై గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి బురద జల్లారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వర్గీయులు బషీరా బాద్ పోలీస్ స్టేషన్‌లో, తహశిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు పత్రాన్ని అందించినట్లు ఎమ్మెల్యే వర్గీయులు తెలిపారు. ఎమ్మెల్యే వర్గీయులు అందించిన ఫిర్యాదుపై తహశిల్దార్ వెంకటస్వామి, ఎస్ఐ అన్వేష్ రెడ్డి చలివేంద్రాన్ని పరిశీలించారు.




## నంది వనపర్తిలో పోచమ్మ తల్లి ఆమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు


ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

**యాచారం, ఆగస్టు 23 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో పునర్నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ, ఆలయం ప్రారంభోత్సవాలు మూడు రోజులుగా అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నూతన విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఊరేగింపులో దేవతామూర్తులకు ఇంటింటా మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ ఉదయశ్రీ, మాజీ సర్పంచ్ రాజునాయక్, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మూడేడ్ల గోవర్ధన్‌రెడ్డి సహాయ సహకారాలు అందజేశారు. బుధవారం జరగనున్న విగ్రహ ప్రతిష్టా హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ ముఖ్య అతిధులుగా విచ్చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో గ్రామంలో బ్యానర్ల కోలాహలం నెలకొంది. ఆలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో రంగు రంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించారు. రోడ్లన్నీ దీపాల వెలుగులతో విరాజిల్లుతుంది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తెలుగుమళ్ల అనిత రవీందర్, బండి ఉమారాణి అలెగ్జాండర్, ఆలయ కమిటీ సభ్యులు మరాఠి యాదయ్య, చెట్టిమల్ల శాంతయ్య, గోరేటి సత్యనారాయణ, భూపతిదాసు, బండి ఈశ్వర్, యాదయ్య, కాలే యాదయ్య, మరాఠీ గణేష్, భూపతి రామకృష్ణ, పెరుమాండ్ల బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ ఆగస్టు23, ప్రభాతవార్త :**
ఈనెల 28వ తేదిన శంషాబాద్ పట్టణంలోని మల్లికా గార్డెన్‌లో నిర్వహిస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగులు విద్యావంతులు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనే ఉద్దేశంతో జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు 80 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొంటారని ఏడు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 28వ తేది ఉదయం 10గంటల నుండి రాత్రి 8గంటల వరకు అభ్యర్థుల ఎంపిక ఉంటుందని వివరించారు. పదవ తరగతి ఇంటర్మీడియట్, డిగ్రీ బిఫార్మా, ఎం ఫార్మా, గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులు పూర్తి చేసినవారు తమ విద్యా అర్హతను బట్టి పోస్టుల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఎండిఓ వసంత లక్ష్మీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ ముదిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి, ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ జుడల వెంకటేష్ గౌడ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం


కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు


నిరసన తెలుపుతున్న నాయకులు.

### చౌడపూర్ మండలంలో

**చౌడపూర్ ఆగస్టు23, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శాంతియుతంగా చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకొని, బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేశారని, ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వ కుట్రలో భాగమని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య అక్రమ అరెస్టును ఖండించారు. మండల కేంద్రంలో బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను బిజెపి శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా బందయ్యా మాట్లాడుతూ...లిక్కర్ స్కాంలో ఆరోపణ ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవిత సమాధానం ఇవ్వాలని, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి కార్యకర్తలను అరెస్టు చేయడం తగదన్నారు. బిజెపి కార్యకర్తలపై, టిఆర్ఎస్ కార్యకర్తలు దాడులు చేస్తున్న ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవట్లేదన్నారు. ప్రభుత్వం పోలీసులు కుమ్మక్కై బిజెపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి, అరెస్టు చేయడం బాధాకరమన్నారు. దాడుల్లో తీవ్రంగా గాయపడ్డ బిజెపి నాయకులను, కార్యకర్తలను ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు, యువ మోర్చా మండల అధ్యక్షుడు శరత్ కుమార్, పిఎస్‌పిఎస్ మండల అధ్యక్షుడు వేణుమాధవ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాసన్న, సీనియర్ నాయకులు జనార్ధన్, బాలరాజ్ గౌడ్, శీను, నరేష్, నరేష్ పటేల్, భీమన్న, రమేష్, చింటూ, పాల్గొన్నారు.

### బొంరాస్‌పేట్ మండలంలో

**బొంరాస్‌పేట్, ఆగస్టు23ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టును ఖండిస్తూ తుంకిమెట్ల ప్రధాన రహదారిపై వికారాబాద్ జిల్లా బిజెపి కార్యదర్శి బాబయ్య నాయుడు అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కరీంనగర్ ఎంపి బండి సంజయ్ శాంతియుతంగా చేపట్టిన ప్రజా సంగ్రామయాత్రలో అయనను అక్రమంగా అరెస్టును ఖండిస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబోమ్మనుదహనం చేయడం జరిగిందని అన్నారు. లిక్కర్‌స్కాం ఆరోపణలపై సమాధానమివ్వాలనిడిమాండ్ చేస్తూ కెసిఆర్ కుమార్తె కవిత ఇంటిముందు శాంతియుతంగా దర్నా చేస్తున్నబిజెపి నాయకులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన వారినివెంటనే విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సిములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగురావు, ఓబిసి ప్రధానకార్యదర్శి జగదీష్, సోషల్ మీడియా కోకన్వీనర్ ముకుంద, గిరిజన నాయకులు రాజునాయక్, ఎస్సి నాయకులు జనార్ధన్, ఓబిసి మండల అధ్యక్షులు శ్రీనివాస్, బిజేవైఎం రాజునాయక్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**తలకొండపల్లి ఆగస్టు23, ప్రభాతవార్త :**
నూతన నిర్మించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కుమ్మరి శంకర్ పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం మాట్లాడుతూ.. . ఈ నెల 25వ తేదిన మధ్యాహ్నం 1 గంటలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని కావున మండల చెందిన ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పేకాట స్థావరంపై దాడిచేసిన పోలీస్‌లు

**కొడంగల్, ఆగస్టు23ప్రభాతవార్త :** కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీస్‌లు దాడిచేసి పేకాట ఆడుతున్నవారిని ఆదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఐ రవి తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుండి 29వేల 9వందల పది రూపాయాలు, 7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌదరిగూడె రక్షకభట్ట నిలయానికి భూమి కేటాయింపు

- ఎకరా భూమిని కేటాయిస్తు ఎసిపికి పొజిషన్‌ను అందజేస్తున్న తహసీల్దార్.

**షాద్‌నగర్, ఆగస్టు 23, (ప్రభాతవార్త) :**
షాదనగర్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాడిన చౌదరిగూడ మండల పోలీస్‌స్టేషన్ గత కొంత కాలంగా అద్దె భవనంలో కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో మంగళవారం చౌదరిగూడ మండల పోలీస్‌స్టేషన్ నిర్మాణం కోసం ప్రభుత్వం భూమిని కేటాయించింది. ఈ సందర్భంగా స్థానిక మండల తహసీల్దార్ విజయ్‌కుమార్, చౌదరిగూడ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఏసీపి కుష్మాలర్‌కు స్థలాన్ని చూపించి పొజిషన్ అప్పగించారు. ఈ సందర్భంగా ఏసీపీ కుష్కారల్ మీడియాతో మాట్లాడుతూ... చౌదరిగూడ మండల పోలీస్‌స్టేషన్ నిర్మాణం కోసం ప్రభుత్వం ఒక ఎకరా భూమిని కేటాయించిందని తదుపరి ప్రణాళికలో భాగంగా పోలీసు శాఖకు స్థలాన్ని నివేదించి తద్వార నిధులను విడుదల చేసుకునే విధంగా కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే చౌదరిగూడా మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ భవనము ఏర్పాటు చేస్తామని ఏసీపీ కుషాల్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సత్యనారాయణ, స్థానిక ఎస్సై సక్రం, సర్పంచి పాల్గొన్నారు.


ఏసీపీకి స్థలాన్ని చూపించి పోజిషన్ అప్పగిస్తున్న తహసీల్దార్.

## జర్నలిస్ట్‌ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

-ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



**వికారాబాద్ ఆగస్టు23, ప్రభాతవార్త :**
జర్నలిస్ట్‌ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. మూడోసారి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అల్లం నారాయణను రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బాల రాజు యాదవ్, బిసి కమిషన్ మెంబర్ శుభ ప్రద్ పటేల్, టియుడబ్లుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కార్యవర్గ సభ్యులు శెట్టి రవి శంకర్ తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ.... మీడియా యాజమాన్యాలు ఇచ్చిన జాబితా ఆధారంగా ప్రతి జర్నలిస్ట్‌కు అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని స్పష్టం చేశారు. ఇది వరకే తొలి దఫా 90శాతం జర్నలిస్ట్‌లు కార్డులు పొంది సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. జర్నలిస్ట్‌లకు సొంత ఇల్లు కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. చనిపోయిన జర్నలిస్ట్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని గుర్తు చేశారు. వారి కుటుంబాలకు పింఛన్‌లు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీలో నలుగురు మెంబర్లు టియుడబ్లుజె నుండి ఎంపిక చేస్తున్నట్లు గుర్తు చేశారు. కార్డులు రాని వాళ్ళు తమ సభ్యులను సంప్రదించాలని చైర్మన్ అల్లం సూచించారు.

## నేడు కొందుర్గు మండల సర్వసభ్య సమావేశం

**కొందుర్గు, ఆగస్టు 23, (ప్రభాతవార్త) :**
మండల సర్వసభ్య సమావేశం ఈనెల 24వ తేది (నేడు) ఉయదం 11 గంటలకు ఎంపీపీ పోతురాజుజంగయ్య అద్యక్షతన మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఆంజనేయులు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజర వుతారని, జిల్లా, మండల ప్రజా పరిషత్ సభ్యులు, సర్పంచులు అన్ని శాఖల అధికారులు తప్పక పాల్గొనాలని ఆయన కోరారు.

## రక్షిత కౌలుదారులకు వెంటనే పట్టాలివ్వాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న రక్షిత కౌలుదారుల సంఘం నాయకులు

**యాచారం, ఆగస్టు 23 ప్రభాతవార్త**
మండలంలోని తాటిపర్తి, సింగారం, కుర్మిద, నందివనపర్తి గ్రామాల్లో తరతరాలుగా సాగు చేస్తున్న 1400 ఎకరాల భూమిని రక్షిత కౌలుదారులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, వ్యకాస జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆలంపల్లి నర్సింహ, భూసాధన కమిటీ కార్యదర్శి జోగు రాములు, సహాయ కార్యదర్శి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు సంజీవ, సహాయ కార్యదర్శి మహేష్, రమేష్, సత్తయ్య, రవీందర్, శ్రీరాములు, ప్రశాంత్, ఎట్టయ్య, సత్తమ్మ, మల్లేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న నాయకులు



**తలకొండపల్లి ఆగస్టు23, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలమర్చుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ పేర్కొన్నారు. మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలోని శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల సందర్భంగా అమ్మవారిని గుజ్జుల మహేష్ దర్శించుకున్నారు. ఆయనతో పాటు కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి మోహన్ రెడ్డి, సర్పంచ్ రఘుపతి, వార్డు సభ్యులు శ్రీశైలం గౌడ్, జంగయ్య, మల్లేష్ గౌడ్, బాబామ్మ, శ్రీ రాములు, గిరి, రమేష్ నాయక్, సాయినాథ్, గ్రామ యువకులు, నాయకులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## అంతారం గ్రామంలో బిఎస్పీ సమావేశం

**తలకొండపల్లి ఆగస్టు23, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామంలో బిఎస్పీ గ్రామ అధ్యక్షుడు బోరిగా కుమార్, సెక్టార్ అధ్యక్షుడు పబ్బతి శ్రీశైల ఆధ్వర్యంలో బిఎస్పి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఎస్పీ మండల ఇంచార్జీ బండగల్ల చందు పాల్గొని బిఎస్పీ సిద్ధాంతాలు, ప్రవీణ్ కుమార్ నాయకత్వంపై యువకులతో చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీని ప్రజల్లోకి ఏ విధంగా తీసుకుపోవాలని వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధ్యక్షుడు బొచ్చుపల్లి రవి, తోటపల్లి మల్లేష్, వెంకటపూర్ గ్రామ అధ్యక్షుడు మస్కరాజు, శోభన్, శివ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా కొండల్ రెడ్డిని నియమించిన మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా పన్నాల కొండల్ రెడ్డిని నియమించినట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. ఈ మేరకు మంత్రి మల్లారెడ్డి మంగళవారం కొండల్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు అందజేయడంతో పాటు శాలువా కప్పి సత్కరించారు. మండలంలోని అవుశాపూర్ గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడిగా తిరిగి దొంకెని శంకర్ గౌడ్‌ను నియమించినట్లు తెలిపారు. గతంలో ఉన్న టీఆర్ఎస్ నాయకులు పార్టీని వీడి బీజేపీలో చేరడంతో ఖాళీ అయిన పదవుల్లో వీరిని నియమించినట్లు తెలిపాలరు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు జిల్లా రైతు సంఘం డైరక్టర్ దొంకెని బిక్షపతి గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కందుల కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రమేశ్, కాచవాని సింగారం సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి, అవుశాపూర్ గ్రామ ఉప సర్పంచ్ ఎలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు కే. వీరేశం, కుశలవరెడ్డి, మాజీ సర్పంచ్ పి. రమేశ్, కొట్టి శ్రీకాంత్ రెడ్డి, కరీం, శ్యామ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


ఘట్‌కేసర్ మండల టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా కొండల్ రెడ్డి నియమించిన మంత్రి మల్లారెడ్డి.